# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

|| prajakshetram.in ||



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 || సంచిక : 282 || హైదరాబాద్ || శుక్రవారం 28 - 02 - 2025 || పేజీలు - 6 || వెల.4/-





# పోలింగ్ ముగిసింది.. గెలిచేదెవరు

- మొత్తం మూడు స్థానాలకు పోలింగ్
- కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి
- మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీ
- కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ
- బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్
- మార్చి3న ఓట్ల లెక్కింపు
- ఫలితాలు వెల్లడించడానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం
- కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ
- రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్
- బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను లెక్కిస్తారు. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహించడంతో ఫలితాలు వెల్లడించడానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. మొత్తం మూడు స్థానాలకు పోలింగ్ జరిగినప్పటికీ.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి ఆకర్షిస్తోంది. మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ జరిగింది.




# తెలంగాణ పరుగు ఆగదు!

- రాష్ట్రం క్రేజ్ పెట్టుబడులతో తెలిసొచ్చింది
- అనుమానించిన వాళ్లే అభినందిస్తున్నారు
- రాష్ట్రాభివృద్ధిని ప్రపంచమే ఒప్పుకుంది
- హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ప్రారంభంలో సీఎం
- గోల్ఫ్ కోర్స్-విల్లా భూముల వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకుందాం
- సీఎంను కలిసిన 'ఎమ్మార్' వ్యవస్థాపకుడు
- గత అధికారుల కమిటీకి అదనంగా న్యాయ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్న సీఎం
- వైఎస్ హయాంలో ఎమ్మార్ భూకేటాయింపులు
- ప్రస్తుత విలువ రూ.40 వేల కోట్ల పైనే

తెలంగాణ సత్తా ఏంటో, దానికున్న క్రేజ్ ఏంటో గత రెండు దఫాల దావోస్ సమావేశాల్లో కుదిరిన ఒప్పందాలతో, తాజాగా ముగిసిన బయోఏషియా సదస్సుతో ప్రపంచానికంతటికీ తెలిసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్ అని తాను అన్నప్పుడు మొదట్లో సాధ్యమేనా? అని కొందరు సందేహాలు వ్యక్తం చేశారని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడులు, ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలు, జరుగుతున్న పరిణామాలతో అందరూ తమ సత్తాను అంగీకరిస్తున్నారని తెలిపారు. తమ ప్రభుత్వాన్ని

# బిఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే ఎస్ఎల్‌బిసి ప్రమాదం



- ◆ అధికారంలో ఉన్నన్నాళ్లు ప్రాజెక్టును పట్టించుకోలేదు
- ◆ టన్నెల్‌లో నీటి తొలగింపు పనులు చేపట్టలేదు
- ◆ డీవాటరింగ్‌కు కనీసం కరెంట్ కూడా ఇవ్వలేదు
- ◆ అప్పుడే ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే గ్రావిటీ ద్వారా 30టిఎంసిల నీళ్లు దక్కేవి
- ◆ రెండుమూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి
- ◆ మూడు నెలల్లో సొరంగం పనులు పునఃప్రారంభం : మంత్రి ఉత్తమ్

ఎస్ఎల్‌బిసి ప్ర మాదానికి కారణం బిఆర్ఎస్ నిర్లక్ష్యమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. డీ వాటరింగ్‌కు కరెంట్ ఇవ్వలేదని ఆరోపించారు.

# ఉగాది నుంచి 'పీ4'!

- పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యంగా కార్యక్రమం
- అర్హులైన పేదలను గుర్తిస్తున్న ప్రభుత్వం
- ఆర్థికంగా మెరుగ్గా ఉన్న కుటుంబాలతో సాయం
- ఎల్లుండి నాటికి 10 జిల్లాల్లో సర్వే పూర్తి
- 8 నుంచి 18 వరకూ మరో 16 జిల్లాల్లో సర్వే
- 4 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు
- పైలట్‌గా 5,869 కుటుంబాలకు లబ్ధి: చంద్రబాబు
- ఆగస్టుకు 5 లక్షల కుటుంబాలు పథకం పరిధిలోకి

పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతిపాదించిన పీ4 కార్యక్రమాన్ని ఉగాది నుంచి ప్రారంభిస్తున్నట్టు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలకు అదనంగా ఈ నూతన విధానాన్ని అమలు చేయనుంది. దీనికి సంబంధించి 'పీ4, కుటుంబ సాధికారత– ప్రయోజనాల నిర్వహణ వ్యవస్థ'పై సీఎం చంద్రబాబు గురువారం ఉండవల్లి నివాసంలో శాఖాపరమైన సమావేశం నిర్వహించారు. పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు ఆర్థికంగా మెరుగ్గా ఉన్న కుటుంబాలు ఆర్థిక చేయూతనివ్వడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రాష్ట్రంలోని నాలుగు గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, దీనిద్వారా 5,869 కుటుంబాలకు లబ్ధి కలుగుతుందని చంద్రబాబు



పేర్కొన్నారు. అర్హత కలిగిన కుటుంబాలను గ్రామ, వార్డు సచివాలయాల్లోని డేటా, కుటుంబ సర్వే, గ్రామసభల ద్వారా ధ్రువీకరిస్తామని వివరించారు. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయ పన్ను చెల్లిస్తున్నవారిని, 4 చక్రాల వాహనాలు ఉన్నవారు, 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నవారు, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారు, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలను ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. 40లక్షల కుటుంబాలు పీ4 విధానంలో లబ్ధిపొందేందుకు అర్హులని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారించింది

# మోదీ డైరెక్షన్‌లో రేవంత్ అడుగులు




- ◆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ దోస్తీ
- ◆ కల్వకుంట్ల కుటుంబమే సీఎం టార్గెట్
- ◆ సంబంధంలేని కేసులు అంటగట్టే కుట్ర
- ◆ అహంకారానికి రేవంత్ కేరాఫ్ అడ్రస్
- ◆ కాంగ్రెస్ హయాంలో కూలిన 4 ప్రాజెక్టులు
- ◆ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్

ప్రధాని మోదీ డైరెక్షన్‌లోనే సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.

# అసౌకర్యం కలిగితే క్షమించండి

- ఐక్యతా మహాయజ్ఞం.. మహా కుంభమేళా
- మేనేజ్‌మెంట్, ప్లానింగ్ నిపుణులకు ఇదో అధ్యయనాంశం
- ప్రపంచంలో దీనికి సమానమైన ఉదాహరణ మరోటి లేదు: మోదీ





ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45రోజుల పాటు సాగిన మహా కుంభమేళా ఘనంగా ముగిసింది. ఈ నేపథ్యంలో కుంభమేళాను 'ఐక్యతా మహాయజ్ఞం'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. శతాబ్దాల అణచివేతకు ముగింపు, కొత్త శకం ఆవిర్భావానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులు అసౌకర్యానికి గురైతే క్షమించాలని కోరారు. కుంభమేళా గురించి ప్రధాని గురువారం తన బ్లాగులో రాశారు. 'మహా కుంభమేళా ముగిసింది. ఐక్యత మహా యజ్ఞం పూర్తయింది.

# నకిలీ ఓటర్లతో ఢిల్లీ, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు

- బీజేపీపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపణ



# మత విద్వేషాలను రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడొద్దు : మంద కృష్ణ మాదిగ

**హైదరాబాద్ ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):** మత విద్వేషాలు వైషమ్యాలు రెచ్చ గొట్టే వాళ్ళ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని భారత పౌరులుగా సమైక్యతకు పాటుపడుతున్న ముస్లింలను కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని వదిలేస్తున్నాయని మంద కృష్ణ మాదిగ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ జరిగిన బీఎంఆర్పీఎఫ్ ఆవిర్భావ సభలో మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముస్లింలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించాలన్నారు. దేశంలో మైనార్టీల జీవితాల్లో వెలుగులు నిండాలి అంటే పేదరికం పోవాలని మైనార్టీలు దయనీయస్థితిలో ఉండటానికి కారకులు ఎవరో గుర్తించి వాస్తవాలు గ్రహించడం ద్వారా భవిష్యత్ లో చైతన్యం చాటాలని మంద కృష్ణమాదిగ మైనార్టీలకు పిలుపునిచ్చారు.



## పోలింగ్ ముగిసింది..

# గెలిచేదెవరు

ఎవరు గెలిచినా మూడో ప్రాధాన్యత ఓటుతోనే గెలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 56 మంది అభ్యర్థులు ఉన్నా.. నాలుగు, మూడు స్థానాల్లో నిలిచే అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియతోనే విజేత తేలే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇంతకీ పోలింగ్ ముగిసింది. విజేత ఎవరనేదానిపై ఎవరి అంచనాలు వారివి. ఓటింగ్ సరళి ఆధారంగా ఎవరికి విజయవకాశాలు ఎక్కువగా ఉన్నాయో తెలుసుకుందాం.

**గెలుపు అవకాశాలు ఎవరికంటే..**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటినుంచి బీజేపీ, కాంగ్రెస్ హెూరాహెూరీ ప్రచారం నిర్వహించింది. బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి పోటీచేశారు. ఈ ఇద్దరూ విజయంపై ధీమాగా ఉన్నారు. పార్టీ కేడర్‌తో పాటు ఆర్థికంగా బలవంతులు కావడంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటికీ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనేది ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. తుది ఫలితం ఎలాఉన్నా.. మొదటి మూడు స్థానాల్లో మాత్రం నరేందర్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ నిలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ ముగ్గురిలో రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లు అధికంగా పొందిన అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో బీసీ వాదం గట్టిగా వినిపించింది. బీసీ సామాజికవర్గానికి చెందిన పట్టభద్రులు తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని డిసైడ్ అయితే మాత్రం ప్రసన్న హరికృష్ణ మొదటి లేదా రెండో ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం ఉంది. కాంగ్రెస్ టికెట్ ఆశించి.. టికెట్ రాకపోవడంతో బీఎస్పీ నుంచి బరిలోకి దిగిన ప్రసన్న హరికృష్ణ వైపు పట్టభద్రులు మొగ్గుచూపారనే ప్రచారం ఎక్కువగా జరుగుతోంది. ప్రధానపోటీ మాత్రం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ మధ్య ఉండొచ్చని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మూడోస్థానానికి పరిమితమయ్యే ఛాన్స్ ఉందనే చర్చ జరుగుతోంది.

**రెండో ప్రాధాన్యత ఓటుతో..**

ప్రసన్న హరికృష్ణ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ సానుభూతిపరుడిగా ఉన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఆయన అధికారపార్టీ వైపే ఉంటారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో కొందరు ప్రసన్న హరికృష్ణకు లోపాయికారిగా సహకరించారనే ప్రచారం జరిగింది. దీంతో నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన కాంగ్రెస్ సానుభూతిపరులు తప్పకుండా రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంది. అలాగే అంజిరెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నుంచి పోటీచేస్తున్న శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లలో ఎక్కువమంది ప్రసన్న హరికృష్ణకు రెండో ప్రాధాన్యత ఇచ్చే ఛాన్స్ ఉంది. దీంతో రెండో ప్రాధాన్యత ఓటుతో ప్రసన్న హరికృష్ణ గెలుస్తారనే ప్రచారం గట్టిగా వినిపిస్తోంది.

# మోదీ డైరెక్షన్‌లో రేవంత్ అడుగులు

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో గురువారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని, కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రతీ విషయంలో ఆయన బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని, బీజేపీ నేతలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దగ్గరుండి కాపాడుతున్నారని తెలిపారు. ఏదైనా అంశంలో తాము వాస్తవాలు బయటపెట్టగానే, బీజేపీ నాయకులు తమపైనే ఆరోపణలు చేస్తున్నారని, దీన్నిబట్టే బీజేపీ, కాంగ్రెస్ పార్టీ మధ్య దోస్తీ బట్టబయలైందని ఆరోపించారు.

ప్రధానిని కలిసిన తర్వాతే కేసీఆర్, కేటీఆర్‌పై కేసులు పెడతామంటూ రేవంత్‌రెడ్డి సంబంధం లేని విషయాలను అంటగట్టే కుట్రకు దిగారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు రక్షణ కవచంగా ఉన్న కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలన్నదే ఆయన ఆలోచనగా ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్‌పై కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఓ న్యాయవాది కోర్టులోనే వాదిస్తూ అందరి ముందే ఆరు నెలల క్రితమే గుండెపోటుతో మరణించారని, భూపాలపల్లిలో భూతగాదాల వల్లే ఓ హత్య జరిగినట్టు జిల్లా ఎస్పీ చెప్పారని, దుబాయ్‌లో ఓ వ్యక్తి నిద్రలోనే చనిపోయారని పత్రికల్లో వచ్చిందని వివరించారు. వీటన్నింటికీ కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి సంబంధంలేకున్నా, రేవంత్‌రెడ్డి అంతులేని అబద్ధాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

సంబంధం లేని అంశాల గురించి ప్రధానిని కలిసిన తర్వాతే సీఎం మాట్లాడారని, దీన్ని బట్టే కుట్ర జరుగుతున్నట్టు స్పష్టమవుతున్నదని చెప్పారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యులు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రధానిని కలిసిన తర్వాత తన సోదరుడు తిరుపతిరెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి అని సీఎం ప్రకటించారని, మరి అధికారిక కార్యక్రమాల్లో ఆయన ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. గుమ్మడి నర్సయ్య వంటి ప్రజానేతను గేటు బయటే నిలబెట్టి రేవంత్‌రెడ్డి అహంకారాన్ని ప్రదర్శించారని మండిపడ్డారు. అహంకారానికి, కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్ రేవంత్‌రెడ్డి అని దుయ్యబట్టారు.

**'ఎస్ఎల్బీసీపై సీఎం పచ్చి అబద్ధాలు**

బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్బీసీ పనులే జరగలేదని సీఎం పచ్చి అబద్ధాలు చెప్పారని కవిత మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ కమిటీ హాలులో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుపై కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేశారని ఆమె గుర్తుచేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో అప్పటి ప్రతిపక్ష నేత జానారెడ్డిని ముందుపెట్టి కాంట్రాక్టరుకు రూ.100 కోట్లు అడ్వాన్స్‌ను కేసీఆర్ ఇచ్చారని స్పష్టంచేశారు. కరోనా తర్వాత కాంట్రాక్టరు పనులు చేపట్టలేమంటే మళ్లీ రూ.100 కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీ 30 ఏండ్లలో ఈ ప్రాజెక్టుపై రూ.3,340 కోట్లు ఖర్చు చేస్తే, పదేండ్లలో కేసీఆర్ రూ.3,890 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఇంత ఖర్చు పెట్టి 11 కి.మీకుపైగా టన్నెల్ తవ్వి పనులు చేస్తే.. పనులే జరగలేదని రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐరన్ లెగ్ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 4ప్రాజెక్టులు కొట్టుకుపోయాయని ధ్వజమెత్తారు.

**వడ్డీల విషయంలో సీఎం తప్పుడు లెక్కలు**

నెలకు రూ.6,500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామంటూ సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని కవిత మండిపడ్డారు. కాగ్ నివేదిక ప్రకారం ఏ నెల కూడా రూ.2,600 కోట్లకు మించి వడ్డీ చెల్లించలేదని తెలిపారు. ప్రతీ నెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తున్నదని సీఎం చెప్తున్నారని, కాగ్ లెక్కల ప్రకారం రాష్ట్రానికి రూ.12 వేల కోట్లకు మించి ఆదాయం రాలేదని స్పష్టం చేశారు. మరి ఈ అబద్ధపు లెక్కలు ఎందుకు, ఎవరిని మభ్యపెట్టడానికని ప్రశ్నించారు.

# తెలంగాణ పరుగు ఆగదు!

అనుమానించినవాళ్లే నేడు అభినందిస్తున్నారని చెప్పారు. దావోస్ సమావేశాల్లో మొదటి దఫా రూ.41 వేల కోట్లు, రెండోసారి రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలను సాధించామని ప్రస్తావించారు. నిన్ననే ముగిసిన బయోఏషియా అంతర్జాతీయ సదస్సులో దిగ్గజ ఫార్మా కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు సానుకూల వాతావరణానికి అద్దం పట్టాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచమంతా ఒప్పుకుంటోందని, ఇక తెలంగాణ పరుగు ఆగదని వ్యాఖ్యానించారు. మాదాపూర్‌లో 3.2 లక్షల చదరపు అడుగుల్లో, 5 వేల ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన హెచ్‌సీఎల్ కొత్త క్యాంప్‌సను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం హైదరాబాద్, తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా, రాష్ట్రంగా నిలిచాయని చెప్పారు. ఇప్పుడు మన పోటీ ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు నగరాలతో కాదని, ప్రపంచ స్థాయి నగరాలతోనని స్పష్టం చేశారు. రాష్ట్రం అనేక రంగాల్లో సాధించిన పెట్టుబడులే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రోత్సహించడంలో, పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1గా ఉందని చెప్పారు. రాష్ట్రం డేటా సెంటర్ల హబ్‌గా, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, స్కిల్ డెవలప్‌మెంట్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ)ను ముందుగా అంది పుచ్చుకున్నామని ప్రస్తావించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన రాష్ట్రంగా మార్చుతామని చెప్పినప్పుడు కొందరు సాధ్యం కాదన్నారని, తాము సాధించిన పెట్టుబడులు అది సాధ్యమేనని నిరూపిస్తున్నాయని చెప్పారు. 60 దేశాల్లో డిజిటల్, ఇంజనీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో 2.2 లక్షల మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ దేశ గౌరవాన్ని పెంచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2007లో హైదరాబాద్‌లో ప్రారంభమైన హెచ్‌సీఎల్.. ఇప్పుడు కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరో ఐదువేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు.

**సిటీ కంపెనీలకు 15 పేటెంట్లు**

నైపుణ్యాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యునివర్సిటీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కూడా భాగస్వామి కావాలని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. ఆనంద్ మహీంద్రా లాంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను యునివర్సిటీలో భాగస్వామ్యం చేశామని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఏర్పాటులో ఐటీరంగం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నూతన ఆవిష్కరణలకు హైదరాబాద్ హబ్‌గా మారిందని, ఇటీవలే నగరానికి చెందిన టెక్ కంపెనీలు 15 పేటెంట్లు పొందాయని ప్రస్తావించారు. త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి స్విట్జర్లాండ్ దిగ్గజ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో సి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే ఎస్ఎల్‌బిసి ప్రమాదం

ప్రజల ఆకాంక్ష మేరకే తమ పాలన ఉంటుందని అన్నారు బిఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే ఇప్పటికే 3 నుంచి 4 లక్షల ఎకరాలకు నీరు అందేదని

అన్నారు. హరీష్ రావుకు సిగ్గుండాలని ఆక్షేపించారు. ఆ పార్టీ హయాంలో ప్రతిపక్ష నేతలకు ప్రాజెక్టు చూసేందుకు కూడా వెళ్లనీయలేదని అన్నారు. తాము మాత్రం వారిని అలా చేయలేదని అన్నారు. దేవాదుల ప్రాజెక్టులో ఐదు మంది చనిపోతే ఐదు ఏళ్ల తర్వాత ఎముకలు బయటికి తీసిన విషయం హరీష్ రావు గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పూర్తయితే గ్రావిటి ద్వారా 30 టిఎంసీలు తెలంగాణకు వస్తాయనే విషయాన్ని ఆయన మరిచిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు. కాగా దేశంలోని నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సొరంగ పనులు ప్రారంభించనున్నట్లు ఎస్ఎల్‌బిసి క్యాంపు కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంత రావుతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు.

రెండు మూడు నెలల్లో ఎస్ఎల్‌బిసి సొరంగ పనులను ప్రారంభించడం తన యొక్క దృఢ సంకల్పమని మంత్రి వివరించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గన్వేషణకు ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్‌లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం ద్వారా డిబిఎం ముందు భాగం చేరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సోరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు. ఆర్మీ, నేవి, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నాట్లు టిబిఎం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటకు తేవడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.

సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతిక పద్ధినంపై రెస్క్యూ టీంలు దృష్టిసారించాయని, సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీంలకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఆర్మీ, నేవి, ఎన్డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకుని పూర్తి ప్రణాళికతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలకు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పి గైక్వాడ్ రఘునాథ్, టిఎస్ఎస్‌పిడిసిఎల్‌సి ఎండి ముషారఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెని ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెని బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు.

బిఆర్ఎస్‌ది గ్లోబల్ ప్రచారం బిఆర్ఎస్ వ్యవహరిస్తున్న ద్వంద వైఖరి ఏమిటో తనకు అర్థం కావడం లేదని మంత్రి విమర్శించారు. వాళ్లది గ్లోబల్ ప్రచారంగా అభివర్ణించారు.

# ఉగాది నుంచి 'పీ4'!

**కొనసాగుతున్న కుటుంబ సర్వే**

కుటుంబ సర్వే మొదటి దశ కింద 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి చేపట్టిన సర్వే మార్చి 2 నాటికి పూర్తవుతుంది. 52 లక్షల కుటుంబాలకుగాను 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయింది. రెండోదశ లో మిగిలిన 16జిల్లాల్లో మార్చి 8నుంచి ప్రారంభించి 18నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. ఈ పీ4 విధానం అమల్లోకి వచ్చినా ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల జాబితాలో ఎలాంటి మార్పులు ఉండవు. లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయ్యాక సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫాంలో ఆ కుటుంబాల వివరాలు పొందుపరుస్తారు. ఈ కుటుంబాల మధ్య జరిగే ఆర్థిక కార్యకలాపాల్లో ఎక్కడా ప్రభుత్వ జోక్యం ఉండదు. కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చు.

**దాతలను ఎలా గుర్తిస్తారు?**

పీ4 పరిధిలోకి వచ్చే పేదల కుటుంబాలను గుర్తిస్తున్న ప్రభుత్వం... దాతలను ఎప్పుడు, ఎలా గుర్తిస్తుందో ఇంకా స్పష్టత లేదు. ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల కుటుంబాలను ఈ పథకం పరిధిలోకి తేవాలని లక్ష్యం కూడా పెట్టుకున్నారు. కానీ, మొత్తం సమీక్షలో దాతల గురించి చర్చకు రాలేదని సమాచారం.

**'సమృద్ధి బంధనమ్'... ఇదేం భాష?**

రాష్ట్ర ప్రభుత్వంలో సమాంతర వ్యవస్థను నడిపిస్తున్న ఉత్తరాది కన్సల్టెంట్ల భాష ఓ పట్టాన అర్థం కావడం లేదు. పీ4 విధానంలో లబ్ధిదారులను, దాతల కుటుంబాలను ఒక్కచోట కలిపేందుకు ఐటీ శాఖ రూపొందించిన వేదికకు సమృద్ధి బంధనమ్ అనే పేరు పెట్టారు. తెలుగు ప్రజల కోసం రూపొందించిన పీ4 పథకంతో పాటు వేదిక పేరు కూడా జనాల్లోకి మాత్రం ఆశించినంతగా వెళ్లడం లేదని చెబుతున్నారు.

# అసౌకర్యం కలిగితే క్షమించండి

ఒక జాతి మేల్కొన్నప్పుడు, వందల సంవత్సరాల నాటి బానిస మనస్తత్వ సంకెళ్లను విచ్ఛిన్నం చేసి, కొత్త చైతన్యంతో శ్వాస తీసుకోవడం ప్రారంభించినప్పుడు.. జనవరి 13నుంచి ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఐక్యత మహాకుంభ్‌లో మనం చూసిన దృశ్యమే కనిపిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. 'ఈ కుంభమేళా ఐక్యతకు ప్రతీక. గత 45 రోజులుగా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రతిరోజూ సంగమ తీరానికి తరలి వచ్చారు. పవిత్ర త్రివేణీ సంగమంలో స్నానం చేయాలన్న భావోద్వేగాల ప్రభంజనం భక్తుల్లో పెరుగుతూనే ఉంది.

గంగా, యమున, సరస్వతి నదుల సంగమం ప్రతి భక్తుడిలోనూ ఉత్సాహాన్ని, శక్తిని నింపుతోంది. కుంభమేళా నేటి ఆధునిక యుగంలో ప్రణాళికలు, విధానాల రూపకల్పన నిపుణులతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. ఇంత గొప్ప కార్యక్రమాన్ని మొత్తం ప్రపంచంలో దేనితోనూ పోల్చలేం. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు' అని మోదీ రాసుకొచ్చారు. 'సంగమ తీరానికి ఇన్ని కోట్లమంది ప్రజలు ఎలా వచ్చారా అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ కోట్లాది మందికి ఎవరూ అధికారికంగా ఆహ్వానాలు పంపలేదు. అయినా కుంభమేళాకు వచ్చిన ప్రజలు పవిత్ర సంగమంలో పుణ్య స్నానాలు చేశారు, అమెరికా జనాభా కంటే దాదాపు రెట్టింపు మంది పుణ్య స్నానాలు ఆచరించారు. భవిష్యత్తులో దీనినుంచి ప్రేరణ పొంది ఇదే విశ్వాసం, ఐక్యతతో ముందుకు సాగాలి' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహా కుంభమేళాను విజయవంతం చేసినందుకు యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని, ప్రయాగ్‌రాజ్ ప్రజలను ప్రధాని ప్రశంసించారు.

**ప్రపంచ స్థాయి కార్యక్రమం: సీఎం యోగి**

మహా కుంభమేళాను విజయవంతంగా నిర్వహించిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కొనియాడారు. ఇదో ప్రపంచ స్థాయి కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ప్రధాని దార్శనికత, దూరదృష్టి తమకు సహాయపడ్డాయని తెలిపారు.

## నకిలీ ఓటర్లతో ఢిల్లీ, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు

బీజేపీతోపాటు ఎన్నికల కమిషన్ (ఈసీ)పై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈసీ మద్దతుతో ఇతర రాష్ట్రాలకు చెందిన నకిలీ ఓటర్లను ఎన్నికల జాబితాలో చేర్చినట్టు ఆమె పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడానికి బీజేపీ ఈ వ్యూహాన్ని అనుసరించినట్టు చెప్పారు. గురువారంనాడిక్కడ నేతాజీ ఇండోర్ స్టేడియంలో టీఎంసీ రాష్ట్ర సదస్సులో పాల్గొన్న సందర్భంగా మమత మాట్లాడారు. హరియాణా, గుజరాత్ నుంచి నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఢిల్లీ, మహారాష్ట్రలో బీజేపీ విజయం సాధించిందన్నారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లోనూ ఇదే చేయాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ నియామకం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితాను సరిచేసే విధంగా తగిన చర్యలు తీసుకోకుంటే ఎన్నికల కమిషన్ కార్యాలయం ముందు తమ పార్టీ ధర్నా నిర్వహిస్తుందని మమత హెచ్చరించారు. కాగా 2026లో జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకుగాను 215కు పైగా సీట్లను సాధించాలని మమత లక్ష్యంగా నిర్దేశించుకున్నారు

## మత విద్వేషాలను రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడొద్దు : మంద కృష్ణ మాదిగ

ప్రతీ కారం పెంచు కోవడం ద్వారా సాధించేది శూన్యం అని అదే పరివర్తనకు ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చని మందకృష్ణమాదిగ అన్నారు. మైనార్టీల కు విద్య,ఉద్యోగం, రంగం తో పాటు రాజకీయ రంగంలో రిజర్వేషన్ల కోటా పెంచాలని, జీవన ప్రమాణాల్లో మెరుగుదల కోసం మైనార్టీలకు ప్రభుత్వాల నుంచి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ముస్లిం మైనార్టీలు తమ స్వంతత్ర ఎజెండాతో వెళ్లాలన్నారు. భవిష్యత్ లో దళిత, బహుజనులతో పాటు మైనార్టీ ఐక్య ఉద్యమాలు చేసి హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం బీఎంఆర్ పీఎఫ్ వ్యవస్థాపకులు సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ సచార్ కమిట్ నివేదికను అమలు చేయాలని, స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు ప్రాధాన్యం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు, మైనార్టీ లు పేదరికం లో ఉండటానికి కారణమైన పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంఏ, మాలిక్, ప్రొఫెసర్,అన్వర్,అలీం, సయ్యద్ ఆసిఫ్ హుస్సేన్, సినీ సంగీత దర్శకులు ఎస్ ఏ ఖుద్దూస్, యూసఫ్ బాబా, శహీన్, వసీం,వాహెబ్, గబ్బార్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

# అద్వానంగా రామ్సింగ్ తాండ రోడ్డు

-తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహన దారులు.

-అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలి.. తాండవాసులు



**పెద్దేముల్ ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్ర):**
పెద్దేముల్ మండల పరిధిలోని పాషాపూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం రాంసింగ్ తండాకు వెళ్లే రోడ్డు అద్వానంగా తయారయింది.రోడ్డుపై గుంతలు, కంకర తేలడంతో, తండాకు వెళ్లడానికి వాహన దారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మెయిన్ రోడ్డు నుంచి తండా వరకు నూతన రోడ్డును నిర్మించాలని తండావాసులు కోరుతున్నారు.



**వర్షాకాలం వచ్చిందంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.. తాండూరు ఎన్ఎస్ యూఐ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్**

రామ్సింగ్ తండా గ్రామానికి రాకపోకలు కొనసాగించాలంటే గుంతలు గుంతల రోడ్డుపైన వాహనాలను నడపలేక పోతున్నాం. ముఖ్యంగా వర్షాకాలం వచ్చిందంటే కాలినడకన వెళ్లాలన్నా కూడా.. తీవ్ర నరకం చూడాల్సి వస్తుంది. నిత్యం అటు పక్క నుంచి పదులు వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అత్యవసర సమయంలో ఆస్పత్రికి వెళ్లాలన్న, విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అధికారులు స్పందించి తక్షణమే మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలి.



**రోడ్డు కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నాము.. గ్రామ యువకుడు లక్ష్మణ్.**

గుంతల మయంగా ఉన్న మట్టిరోడు పైన ఏళ్ల తరబడి ప్రయాణం కొనసాగిస్తున్నాము. గత బీఆర్ఎస్ సర్కారు పదేళ్లలో మా గ్రామాన్ని పట్టించుకోలేదు. ఇదే రోడ్డు మార్గం గుండా అనేక సార్లు తిరిగారు, కానీ రోడ్డు వేయాలన్న ఆలోచన ఏ ఒక్క అధికారికి, ప్రజాప్రతినిధులకు రాలేదు. మా గ్రామానికి రోడ్డు వేస్తారని ఏళ్ల తరబడి నుంచి కళ్ళల్లో వత్తులు వేసుకొని నిరీక్షిస్తున్నాము. మాకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిపాలన పైన పూర్తి విశ్వాసముంది. మా గ్రామానికి త్వరలోనే బీటీ రోడ్డు నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాము. మా బాధలను గుర్తించి తక్షణమే రోడ్డు వేయాలని కోరుకుంటున్నాం.

# విరబూసిన మోదుగు పువ్వు

-ఈ పువ్వులో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయి.

-రసాయనాలు కలిపిన రంగులు ఆరోగ్యానికి హానికరం.



**బషీరాబాద్ ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం)**
హెూలీ పండగ దగ్గర వస్తుందంటే చాలు మోదుగు పువ్వులు విరబూస్తాయి. చెట్లు కొత్త కళను సంతరించుకుంటాయి. కాషాయం వర్ణముతో తల తల మెరుస్తాయి. ఈ పువ్వు లో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ పువ్వు 90 వ దశకం పిల్లలకి ఎన్నో మదుర జ్ఞాపకాలను గుర్తుకు తెస్తుంది. స్కూలు వదిలాక సాయంత్రం పొలాల్లోకి వెళ్లి పువ్వు ఏరుకొని వచ్చి రాయితో దంచి మెత్తగా చూర్ణం చేసి దాని నుంచి రసాన్ని తీసి హెూలీ పండుగ రోజు రంగులాగా ఉపయోగించేవారు. ప్రకృతిలో దొరికే ఈ సహజమైన రంగును ఉపయోగించడం వలన ఎలాంటి శరీర సంబంధిత వ్యాధులు దరిచెరువు. ఇప్పుడంటే రసాయనాలతో చేసిన రంగులు మార్కెట్లో కి వచ్చాయి. వాటిని శరీరంపై చల్లుకోవడంతో అవి శరీరంపై ఉన్న రంధ్రాల గుండా లోపలికి ప్రవేశించి అనేక రకాల వ్యాధులను కలగజేస్తున్నాయి. కళ్ళల్లో పడి కంటి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అంతేకాదు నేటి తరం పిల్లలు కోడి గుడ్లను నెత్తిపై పగలగొట్టుకొని హెూలీ ఆడుతుంటారు. ఆహార కొరత ఉన్న దేశంలో, పోషకాహారా లోపంతో బాధపడే ఎంతోమంది ఉన్న ఈ దేశంలో పోషకాలు గల గుడ్లను వృధా చేయడం జరుగుతుంది. మరికొందరు అయితే మోరీలలో ప్రవహించే మురుగునీరు, పేడ కలిపిన నీళ్లు, బురద నీళ్లు ఏవి పడితే అవి రంగులుగా ఉపయోగిస్తూ హెూలీ జరుపుకుంటున్నారు. పండగ అంటే అందరూ కలిసి మెలిసి ఆనందంగా జరుపుకోవాలి. ప్రకృతిని ఆరోగ్యాన్ని నాశనం చేసే రసాయన రంగులు మొదలైన వాటిని సాధ్యమైనంతవరకు ఉపయోగించకపోవడం మంచిది.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

-ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల

-శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి అన్నసమారాధన



**విశాఖపట్నం,ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):**
అన్నం పరబ్రహ్మ స్వరూమని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ చైర్మన్,ప్రముఖ సినీ నిర్మాత డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా విశాఖలోని శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో ఆయన గురువారం ప్రత్యేక పూజలు చేశారు.అనంత ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాస్ పట్నాయక్,టీడీపీ నాయకులు కాళ్ల శంకర్ లతో కలిగి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరమశివుడికి ఎంతో ప్రీతికరమైన శివరాత్రి రోజున ఈ ప్రాంత వాసులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉపకార్ ఛారిటబల్ ట్రస్టు ద్వారా కొన్నేళ్ల నుంచి ఇక్క దైవ కార్యక్రమాలు చేపడుతున్నామని,రానున్న రోజుల్లో కూడా తమ సేవలను కొనసాగిస్తామన్నారు.తమ ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమాలు భారీ ఎత్తున చేయడానికి కారణం ఆ కాశీ అన్నపూర్ణశ్వరి ఆశీస్సులు, దీవెనలు అందరిపై ఉండాలన్నదే అభిమతమన్నారు. అన్నదానాలతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. యువత ఆధ్యాత్మిక చింతన అవలవాటు చేసుకోవాలని సూచించారు.అయితే చదవు లేదంటే క్రీడలు,అదీ కాదనుకుంటే ఆధ్యాత్మిక సేవలో తరించాలి తప్పితే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.జనసేన నాయకులు శ్రీనివాస్ పట్నాయక్,టీడీపీ నాయకులు కాళ్ల శంకర్ లు మాట్లాడుతూ, విశాఖలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తం డా.కంచర్ల అచ్యుతరావు తమ ఉపకార్ ఛారిటుబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. మంచి మనసుతో లేనివాకి చేయూత నందిస్తూ.. దైవ కార్యక్రమాల్లో నిత్యం పాలుపంచుకుంటూ ఈ ప్రాంత వాసుల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఒక ఉన్నత లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేపట్టే డా.కంచర్ల మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ఆదర్శ గ్రామ యువజన సేవా సంఘం యూత్ సభ్యులు, మహిళలు డా.కంచర్లకు ఘన స్వాగతం పలికి, స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్,నాగు,అరుణ,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లికి చెందిన నల్లబోలు,మచ్చగిరికి, గురువారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ రూ.14 వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి అందజేశారు.ఈ కార్యక్రమంలో పులగూర్ల లింగారెడ్డి, పాలకూ ర్ల మల్లేశం,పాలకూ ర్ల,అంజయ్య, సలిగంజి నరసయ్య పాల్గొన్నారు.



# ప్రశాంతంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

-పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు... కట్టుదిట్టమైన భద్రత చర్యలు

-పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం,ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం):**
ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతుందని,పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలోని రిక్కబజార్ స్కూల్ జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు సురక్షితంగా తరలించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 7 గురు ఏసీపీలు,16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు 470 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తుకు విధులు నిర్వహిస్తున్నారు.

# మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కిరణ్ రెడ్డి



**వలిగొండ,ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామానికి చెందిన మచ్చ మైసయ్య ఇటీవల అనారోగ్యముతో మరణించారు.ఈ విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మొగిలిపాక అభివృద్ధి ప్రదాత శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ జడిగే బిక్షపతి,మాజీ ఎంపీటీసీ రమేష్,మాజీ ఉపసర్పంచ్ విష్ణు పాల్గొన్నారు.

# గార్లపాటి రాములు మృతి బిఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు

-బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్



**చింతపల్లి,ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):**
చింతపల్లి మండలం వింజమూరు గ్రమానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి రాములు మృతి బిఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు అని బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్ అన్నారు. గురువారం రోజున వింజమూరు గ్రామంలో గార్లపాటి రాములు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్ గారు పరామర్శించారు.వారి కుమారుడు గార్లపాటి రవిచంద్ర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట నాగిళ్ల బాలయ్య ఆరెకంటి పాపయ్య ఆరెకంటి జంగయ్య ఆరెకటి రామకృష్ణ ఆరెకంటి రాధాక్రిష్ణ,ఆరెకంటి భార్గవ్ అరేకంటి మురళీ,ఆరెకంటి విజయ్,కర్నాటి లక్ష్మయ్య పందుల సత్తయ్య ఆరెకంటి శ్రీను ఆరెకంటి యాదగిరి గార్లపాటి జగన్ కోట మరి బాబు కర్నాటి శంకర్ ఆరెకంటి పృథ్వీరాజ్ ఆరెకంటి అంజి కర్నాటి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**శంకర్ పల్లి ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):**
2001 -2002 విద్య సంవత్సరం 7వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురువారం శంకర్ పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2001 -2002విద్య సంవత్సరం 7వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు ఒకరికొకరు కుశల, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బోధిం చిన ఉపాధ్యాయులచే కలిసి రోజంతా ఉల్లాసంగా, సరదాగా గడిపారు. ఆట పాటలచే స్నేహితుల సాన్నిహిత్యాన్ని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు అభినందించి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరుణ శ్రీ, ఉపాధ్యాయులు లావణ్య, లక్ష్మయ్య, నిర్మలా,కె నర్సింలు లను శాలువాతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు.

# శివ నామ స్మరణం సర్వ పాప హరణం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):**
విశాఖపట్నం కొమ్మాది వైస్సార్ కాలనీ లో కొలివై ఉన్న శ్రీ పార్వతి పరమేశ్వరుని ఆలయం లో మహా శివ రాత్రి వేడుకలును ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ శుభ సందర్భంగా వేకువ జామున నుంచి భక్తులు స్వామి వారి దర్శనం కోసం కాపు కాసి దర్శించుకున్నట్లు భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలు ఏర్పాట్లు చేసినట్లు గ్రామ సేవకులు తెలిపారు ఆలయ ప్రధాన అర్చకులు గరిమెళ్ళ శ్రీకాంత్ శర్మ మాట్లాడుతూ శివ నామ స్మరణం సర్వ పాప హరణం శివ నామం స్మరించడం వల్ల సర్వ పాపాలు హరిస్తాయని అన్నారు ఈ సంవత్సరం మహా శివరాత్రి బుధవారం శ్రవణం నక్షత్రం లో పడడం విశేషమని శివ కేశవులుకు ప్రీతీ అని ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వేకువ జామున నుంచి స్వామి వారికి విశేష పంచామృత నారికేల బస్మ శ్రీచందన సుగంధ ద్రవ్య జలాభిషేకములు, సహస్ర బిల్వార్చన, గణపతి దుర్గా నవగ్రహ సహిత రుద్ర హెూమం శ్రీ పార్వతి పరమేశ్వరుల దివ్య కళ్యాణం మరియు జాగరణ శుభ సందర్భంగా లింగోద్భవ కాల సమయంలో భక్తులుచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అయ్యవారిని అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చుకులు శ్రీకాంత్ శర్మ, సహాయ అర్చుకులు సంజీవ్ కుమార్ శర్మ మరియు గ్రామ సేవకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను దళితులకు పంచాలి

-డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్




**వలిగొండ,ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం):**
బోనగిరి జిల్లా, వలిగొండ ప్రభుత్వ మిగులు భూములను దళితకు పంచాలి.దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు హత్యలు, అత్యాచారాలు,అరికట్టాలని దళితుల హక్కుల కోసం ప్రతిష్టంగా తీసుకొచ్చిన అనేక చట్టాలు అమలు కాకుండా దళితుల జీవితాలు దుబ్బరంగా ఉన్నాయని,దళితుల హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు.గురువారం రోజున వలిగొండ మండల కేంద్రంలో, దళితుల హక్కుల పోరాట సమితి డిహెచ్పిఎస్ జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదే శ్రీరాములు హాజరైనారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎన్నికల సందర్భంగా దళితులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదు అన్నారు,అంబేద్కర్ అందించిన హక్కులు,ప్రభుత్వాలు, అధికారులు,అమలు చేసే విధంగా అంకితభావంతో పనిచేయాలన్నారు.గృహ జ్యోతిలో 200 యూనిట్లలో దళితులకు జీరో బిల్లు గ్రామంలో రాని కుటుంబాలు చాలా వరకు ఉన్నాయన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనులను కూలీలందరికీ పనులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య,ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కట్ల యాదగిరి,హేమలత పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం

శుక్రవారం 28 - 02 - 2025

# బడ్జెట్లలో కార్పొరేట్ శక్తులకు వరాలు రైతులకు భారాలు తగవు

**-రైతుల వ్యవసాయ సంక్షేమానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలి**

**-రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా తక్షణమే అమలు చేయాలి:ఏఐకేఎఫ్-ఏఐఏడబ్ల్యూఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**




**నర్సంపేట,ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం):** మానవ మనుగడకు దేశ అభ్యున్నతికి జీవనాధారమైన దేశీయ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల వ్యవసాయానికి ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20% నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, ఏఐఏడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, ఏఐఏడబ్ల్యూయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్,అఖిలభారత వ్యవసాయ కార్మిక సమైక్య ఏఐఏడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో 'కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు-రైతుల వ్యవసాయంపై ప్రభావం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ బి ఎన్ హాల్లో ఏఐకేఎఫ్,ఏఐఏడబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్నల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ కేంద్ర రాష్ట్ర బడ్జెట్ లపై నోట్ ప్రవేశపెట్టగా వివిధ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర బాధ్యులు, వివిధ జిల్లాల నాయకులు హాజరై చర్చల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతులు వ్యవసాయం పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టం పండించిన పంటలను మార్కెట్లో దోచుకునే విధంగా, రైతుల భూములను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలోని లభిస్తున్నాయని, ఈ స్థితిలో పాలకులు ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు.

ఈ సమావేశంలో జక్కుల నరసింహ,ఏఐసిటియు రాష్ట్ర కార్యదర్శి రాయబండి పాండురంగం ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి ఏపూరి సోమన్న కుర్ర రవీందర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి వరికెల కిషన్ మానయ్య మోహన్ నాయక్ మారయ్య బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత



**అనకాపల్లి,ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):** చోడవరం గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత నెలకొంది గత కొంత కాలంగా ఫ్యాక్టరీ క్రషింగ్ ఒక పూట ఆడడం మరొక పోట ఆగిపోవడం తో పశువులుతొ పాటు రైతుల ఇబ్బంది పడుతున్న విషయాన్ని పలుమార్లు ఎండికి చెప్పిన సరే ఎటువంటి ఉపయోగం లేక పోవడంతో ఎట్టకేలకు ఈరోజు ఉదయం షుగర్ ఫ్యాక్టరీని ముట్టడించిన చెరుకు రైతులు ఎండి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తున్న రైతులు సుమారు మూడు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోలీసులకు చెరుకు రైతులు మధ్య కొంతసేపు వాగ్వాదం నెలకొంది.

# ప్రజావ్యతిరేకత తట్టుకోలేకనే అక్రమ అరెస్టులు

**-పవన్ కళ్యాణ్ ప్రలోభంతోనే పోసాని అక్రమ అరెస్టు**

**-కేసులు పెడితే ఎదిరించి నిలబడతాం.**

**-కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డ వాసుపల్లి గణేష్ కుమార్**



**విశాఖ దక్షిణం,ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):** పోసాని అరెస్టు ను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పవన్,లోకేష్ ఇద్దరి దగ్గర రెడ్ బుక్స్ ఉన్నాయని,భారత రాజ్యాంగం అనుసరిస్తూ నిర్వర్తించాల్సిన బాధ్యతలను తుంగలో తొక్కుతూ కేవలం కక్షపూరిత రాజకీయాలకే పరిమితమయ్యారని మండిపడ్డారు.పోసాని అరెస్టు పవన్ కళ్యాణ్ ఆలోచన అని ఆరోపించారు.ప్రఖ్యాతి చెందిన ఆంధ్ర ప్రదేశ్ నేడు చంద్రబాబు కబంధ హస్తాలలో ప్రపంచవ్యాప్తంగా ఇమేజ్ డామేజ్ అవుతుందని విమర్శించారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,వాళ్లే తగిన గుణపాఠం చెప్తారని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలని రాజ్యాంగానికి విరుద్ధంగా నడిచే వారిపై ఎంతటి వారినైనా జగన్మోహన్ రెడ్డి 2.0 లో విడిచి పెట్టేదే లేదన్నారు. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన ఎదిరించి నిలబడతామని, తమ వెనుక జననేత జగన్ మోహన్ రెడ్డి అనే మహాశక్తి దేనికి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో అసలు పరిపాలన జరుగుతుందా అని ప్రశ్నించారు. సామాన్య ప్రజలకి అందని సంక్షేమ ఫలాలు, అభివృద్ధి నోచుకొని ఆంధ్రప్రదేశ్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం మాటే లేదన్నారు. కేవలం రెడ్ బుక్కు పేరుతో కక్షపూరితమైన రాజకీయాలు చేస్తూ ప్రజల పక్షాన ప్రశ్నించే వైసిపి గొంతును నులిపేపనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంటే కేంద్రమంత్రి అమిత్ షా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర పరిణామాలపై కేంద్రం జోక్యం చేసుకొని కట్టడి చేయకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు.

# క్షణ క్షణం భయం భయం...!

**- కర్ర సాయంతో విద్యుత్ సరఫరా.**

**-బిక్కుబిక్కుమంటున్న రైతు,**

**-ఏమాత్రం ఏమరుపాటు వహించిన ప్రాణాలకు ప్రమాదం.**

**-రెండు సంవత్సరాల నుండి స్పందించని విద్యుత్ అధికారులు**

**-ఆందోళన చెందుతున్న రైతు అంజమ్మ.**



**బంట్వారం ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం):** బంట్వారం మండల కేంద్రంలోని ఈడ్గి అంజమ్మ సర్వే నెం 236లో గల వ్యవసాయ భూమిలో కరెంటు తీగలు తలకు తగిలే ప్రమాదకర స్థాయిలో వేలడుతూ ఉన్నాయి. దీంతో పొలంలో పనిచేయాలన్న ఆందోళన చెందుతున్నారు. అటూ పక్క వెళ్తే కరెంటు తీగలు తమ తలకి తలిగే విధంగా వేలాడుతూ ఉన్నాయని బిక్కుబిక్కుమంటున్నారు. గత రెండు సంవత్సరాల నుండి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు పట్టించుకోలేరు. ఈ నేపథంలో విద్యుత్ తీగల నుండి ప్రమాదాన్ని తప్పించుకునేందుకు రైతు తమ సొంత ఆలోచనతో పొలంలో ఒక కర్ర సహాయంతో కరెంటు వైర్లను పైకెత్తి ప్రమాదం నుంచి కొంతవరకు తమను తాము రక్షించుకుంటున్నారు. ఈ క్రమంలో పొలం పనులు చేస్తున్న సమయంలో ఎప్పుడు, ఏ విధంగా ప్రమాదం సంభవిస్తుందోనని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని పొలం పనులు చేసుకుం టున్నామని రైతు అంజమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే గత రెండు సంవత్సరాల నుండి మండల విద్యుత్ అధికారి ( ఏఈ) దృష్టికి తమ సమస్య పలుమార్లు తీసుకెళ్లిన ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని ఆందోళన చెందుతున్నారు. రైతు ప్రాణాలు అంటే లెక్కలేనట్లు ఏఈ వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో చేయకపోతే వర్షాకాలంలో చాలా ఇబ్బంది ఎదురుకోవడం జరుగుతుందని రైతు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వైర్లను ఒక స్తంభం సాయంతో పైకి కట్టాలని రైతు అంజమ్మ విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు.

**ఏ క్షణం ఏం జరుగుతుందోనని భయంగా ఉంది : రైతు బిక్షపతి గౌడ్.**

ఎప్పుడు ఏ క్షణం ఏం జరుగుతుందో అని బిక్కు బిక్కుమని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పొలం పనులు చేసుకుంటున్నాము. అనుకోకుండా చెయ్ పైకి ఎత్తితే విద్యుత్ వైర్లు తగిలి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఇంత ప్రమాదం ఉందని పలుమార్లు కరెంటు ఆఫీస్కు వెళ్లి ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని పొలం పనులు చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్, జిల్లా విద్యుత్ సంబంధిత అధికారులు స్పందించి మండల విద్యుత్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా తమ పొలంలో ప్రమాదకరంగా కిందికి జారిన విద్యుత్ వైర్లను పైకి కట్టాలని అధికారుల్ని కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**-తట్టేపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తులు.**

**-విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించగలరు.**

**-ఏఈ రఘువీర్.**



**పెద్దేముల్ ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం)** తట్టేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు (శుక్రవారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండునట్లు పెద్దేముల్ మండల విద్యుత్ అధికారి ( ఏఈ) రఘువీర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా.. పిరియాడికల్ మరమ్మత్తుల నేపథ్యంలో నేడు విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం కలుగునట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు తట్టేపల్లి సబ్ స్టేషన్ లో పీరియాడికల్ మరమ్మత్తులు మరియు ఇతర మరమ్మతులు ఉన్నందున వలన తట్టేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని.. ఆడిక్చర్ల, ఓంలా నాయక్ తండా, రచ్చకట్ట తండా, బండమీది పల్లి, ఉరేంటి తండా, తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఈ నేపథ్యంలో వినియోగదారులు విద్యుత్ ఇబ్బందికి సహకరించాలని కోరుతున్నాం.

# పోలింగ్ బూత్ లోకి నాగుపాము వచ్చిన పట్టించుకోని పరిస్థితి.

**-కొండాపూర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సమాచారం ఇవ్వని రెవెన్యూ అధికారులు.**



**కొండాపూర్,ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం):** మండల కేంద్రంలో గల పాఠశాలలో గురువారం ఉదయం నుండి ప్రారంభమైన ఎమ్మెల్సీ ఎన్నికల లో నమోదైన ఓట్ల వివరాలు ఎంత శాతం నమోదయ్యాయనేవి వివరాలు తెలుపాల్సిండగా సంబంధిత మండల రెవెన్యూ అధికారులు మీడియాకు తెలుపని పరిస్థితి.ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కొండాపూర్ గ్రామ పాఠశాలలో ఎలాంటి భద్రత ఏర్పాటు చేయకుండా బుధవారం రాత్రి 7:30 అయిన విధి దీపాలు లేకుండా పట్టించుకోకుండా మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కొండాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. నేపథ్యంలో పోలింగ్ కేంద్రంలో బుధవారం రాత్రి ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రానికి వచ్చారు. కేంద్రంలో నాగుపాము రావడంతో భద్రత లేనందున స్థానికులు దాన్ని చంపేశారు. దీంతో పోలింగ్ కేంద్రాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని ఎన్నికల సిబ్బంది కోరిన విషయం తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్లో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?

# ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి...

**-నిధుల మంజూరు అభివృద్ధి పనుల పై చర్చ...**



**నర్సంపేట,ఫి బ్రవరి 27 (ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ లోని ఉపముఖ్యమంత్రి నివాసం ప్రగతి భవన్లో ఉపముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కతో గురువారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి నిధుల మంజూరు అంశాలపై చర్చించడం జరిగింది,రాష్ట్రంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్ల పథకాలను త్వరితగతన అమలు చేయాలని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెంట తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితరున్నారు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ కలిసి శంకర్ పల్లి మాదిగ ఉద్యోగస్తులు



**శంకర్ పల్లి ఫిబ్రవరి 27(ప్రజాక్షేత్రం):** మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ శంకర్ పల్లి మండల శాఖ పక్షాన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ లో ఏబిసిడి చట్టబద్ధత చేయడం కొరకు తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి మందకృష్ణ ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలకు మరియు ఎస్సీ ఉద్యోగస్తులకు జరుగుతున్న అన్యాయాలను వివరించడం జరిగింది. ఉద్యోగ నియామకల్లో ఈసారి కచ్చితంగా ఏబిసిడిని అమలు చేయాలని తెలుపడం జరిగింది. అన్ని ఉద్యోగ నియామకాల్లో ఏబిసిడి అమలు చేయాలని అలాగే విషయం మీద ప్రభుత్వంతో చర్చించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు ప్రధాన సలహాదారులు ఆశీర్వాదం, గోపాల్ హెడమాస్టర్ లక్ష్మయ్య హెడమాస్టర్ జామ కుషాల్ అధ్యక్షులు, నర్సిములు ప్రధాన కార్యదర్శి, రామకృష్ణ కార్యదర్శి కిష్టయ్య కోశాధికారి, యమ్ జంగయ్య, రాజు, ఎస్ జంగయ్య,భక్తప్ప, పరమేష్,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా దుర్గామాతకు బోనాలు సమర్పిస్తున్న జిన్నారం మహిళలు

**-డప్పు చప్పులతో శివసత్తుల విన్యాసంతో అంగరంగ వైభవంగా కొనసాగిన దుర్గామాత ఆలయ పూజలు**

**-ప్రతి సంవత్సరం దుర్గామాతను శోభాయానంగా అలంకరించి ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ**



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో అతి పురాతనమైనటువంటి మహిమగల దుర్గామాత దేవాలయాన్ని జిన్నారం గ్రామ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు నూతన దుర్గామాత గుడి నిర్మాణం చేసి ప్రత్యేక పూజలతో అత్యంత శోభాయానంగా జాతర నిర్వహిస్తూ నేడు శివరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలు మహిళలు బోనాలు తీసుకొని డప్పు చప్పులతో శివసత్తుల విన్యాసాలతో ఏర్పుల వారి దండకాల తో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోరిన కోరికలు నెరవేరాలని మహిళలు అమ్మ వారిని వేడుకోవడం జరిగింది, అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ పురాతమైనటువంటి మహిమగల మా గ్రామ దేవత దుర్గమ్మ తల్లినీ కొలుచుకోవడం, ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా ఉగాది సందర్భంగా దసరా సందర్భంగా పలు హిందూ పండుగల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జిన్నారం గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జాతరను కొనసాగిస్తున్నామని అమ్మవారు కరుణాకటాక్షాలతో ప్రజలందరినీ సంతోషంగా ఉండే విధంగా చూడాలని కోరుకుంటూ భవిష్యత్తులో కూడా ఈ ఉత్సవాలను మరింత గొప్పగా నిర్వహిస్తామని ప్రజల ఆదరణ ఉండాలని పిల్లా జెల్ల సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నామన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి...



గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు వారితో పాటు 24 సీనియర్ నాయకులు ఓటు హక్కును ఓ వినియోగించుకున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి. ప్రతి ఒక్కరు బాధ్యతతో ఓటు వెయ్యాలి. సంక్షేమం కావచ్చు, ఇతర అభివృద్ధి కావచ్చు.. ఓటు హక్కు వినియోగించుకుంటేనే సాధ్యం అని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా విలువైనది అని పేర్కొన్నారు. పట్టణంలో నీ పోలింగ్ కేంద్రాలు పరిశీలించారు... ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు %రాజూ% రాజు, సిపెల్లి రవీందర్, లింగం పేట శ్రీనివాస్, చీటీ చంద్ర శేఖర్ రావు, ఆంకర్ సుధాకర్, ఎడమల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.